# External Affairs Minister's meeting with State Councilor and Foreign Minister of China, H.E. Mr. Wang Yi on the sidelines of SCO Foreign Ministers' Meeting

July 14, 2021

# షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా చైనా స్టేట్ కౌన్సిలర్ మరియు విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ వాంగ్ యీతో విదేశీ వ్యవహారాల మంత్రి భేటీ

జూలై 14, 2021

1. షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా తజికిస్థాన్‌లోని దుషాంబేలో చైనా స్టేట్ కౌన్సిలర్ మరియు విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ వాంగ్ యీని విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) కలుసుకున్నారు. ఇరువురు మంత్రులు తూర్పు లద్దాఖ్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి ప్రస్తుత పరిస్థితిపై అలాగే భారత్-చైనా మొత్తం సంబంధాల విషయంలో ఇతర అంశాలపై కూలంకషంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

2. 2020 సెప్టెంబర్‌లో మాస్కోలో తమ మధ్య జరిగిన గత సమావేశాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పుడు కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అలాగే తూర్పు లద్దాఖ్‌లోని ఎల్ఏసీ వెంబడి బలగాల ఉపసంహారణను పూర్తి చేయడం, మిగిలిన సమస్యలను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకోవాల్సి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రి ఉద్ఘాటించారు. ఈ ఏడాది ఆరంభంలో పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో బలగాలను విజయవంతంగా ఉపసంహరించుకోవడం వల్ల మిగిలిన సమస్యల పరిష్కారానికి తగిన పరిస్థితులను కల్పించాయని స్టేట్ కౌన్సిలర్‌కు ఈఏఎం సూచించారు. ఈ లక్ష్యం దిశగా చైనా పక్షం తమతో కలిసి కృషి చేస్తుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే, మిగిలిన ప్రాంతాల్లో మాత్రం పరిస్థితులు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని ఈఏఎం నొక్కిచెప్పారు.

3. ఇప్పుడున్న పరిస్థితులును ఇలాగే సాగదీయడం అనేది ఇరు పక్షాల్లో ఏ ఒక్కరికీ ప్రయోజనకరం కాదని ఇరు పక్షాలు అంగీకరించిన విషయాన్ని ఈఏఎం గుర్తుచేశారు. ద్వైపాక్షిక సంబంధాలపై ఇది ప్రతికూల ప్రభావం పడేలా చేస్తోందన్నారు. మొత్తం సంబంధాలన్నింటినీ మదింపు చేస్తూ, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతతలను కొనసాగించడం అనేది 1988 నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలు వృద్ధి చెందడానికి

పునాదిగా నిలుస్తోందని ఈఏఎం ఉద్ఘాటించారు. గతేడాది యథాతథ స్థితిని మార్చేందుకు జరిగిన ప్రయత్నాల కారణంగా, అలాగే దీనివల్ల 1993 మరియు 1996 సంవత్సరాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలకు కట్టుబడటాన్ని విస్మరించడం వల్ల అనివార్యంగా ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రభావితం చేసింది. అందువల్ల, ఇరు పక్షాల పరస్పర ప్రయోజనాల దృష్ట్యా ద్వైపాక్షిక ఒప్పందాలు మరియు ప్రోటోకాల్స్‌కు పూర్తిగా కట్టుబడి ఉంటూనే, తూర్పు లద్దాఖ్‌లోని ఎల్ఏసీ వెంబడి మిగిలిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకునే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈఏఎం ఉద్ఘాటించారు.

4. మరోవిడత సీనియర్ మిలిటరీ కమాండర్ల సమావేశాన్ని నిర్వహించడానికి 2021 జూన్ 25న జరిగిన సంప్రదింపులు మరియు సమన్వయానికి సంబంధించిన కార్యాచరణ యంత్రాంగం (డబ్ల్యూఎంసీసీ) గత సమావేశంలో ఇరు పక్షాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఇరువురు మంత్రులు ప్రస్తావించారు. దీన్ని సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేసేందుకు వారు అంగీకరించారు. మిగిలిన సమస్యలన్నింటిపైనా ఇరు పక్షాలు చర్చలు జరిపి, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు కూడా వారు అంగీకారం తెలిపారు. ఇరు పక్షాలు క్షేత్ర స్థాయిలో స్థిరత్వానికి భరోసాను కొనసాగించడం అలాగే ఘర్షణలను పెంచే విధంగా ఇరు పక్షాల్లో ఎవరూ ఏకపక్ష చర్యలకు పాల్పడకూడదని కూడా అంగీకారం కుదిరింది.

5. సన్నిహితంగా మెలగడానికి ఇరువురు మంత్రులు సమ్మతించారు.

**దుషాంబే**

**జులై 14, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.